
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 200 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.14.02.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## ‘పట్టణం’ హస్తానిదే



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. మొత్తం 116 మున్సిపాల్టీలు, ఏడు కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగాయి. వాటిలో 64 మున్సిపాల్టీలు, 4 కార్పొరేషన్లలో కాంగ్రెస్‌పార్టీ సంపూర్ణ మెజారిటీ సాధించింది. 14 మున్సిపాల్టీల్లో బీఆర్‌ఎస్ గెలిచింది. బీజేపీ ఏ మున్సిపాల్టీలోనూ స్పష్టమైన ఆధిక్యతను కనబర్చలేదు. కరీంనగర్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లలో హంగ్ ఏర్పడింది. ఇక్కడ బీజేపీ అత్యధిక స్థానాల్ని గెలిచింది. కొత్తగూడెం మున్సిపాల్టీని బీఆర్‌ఎస్ మద్దతుతో సీపీఐ కైవసం చేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో 2996 వార్డులో ఎన్నికలు జరగాల్సి ఉండగా, 12 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. ఒక వార్డులో ఎన్నిక వాయిదా పడింది. మిగిలిన 2,983 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. వాటిలో తుది వార్తలు అందే సమయానికి కాంగ్రెస్ పార్టీ 1,533 వార్డుల్లో గెలుపొందింది.

బీఆర్‌ఎస్ 775, బీజేపీ 330, ఇతరులు 173, ఎంఐఎం 70 వార్డుల్లో విజయం సాధించాయి. సీపీఐ 35, సీపీఐ(ఎం) 13 వార్డులు గెలిచాయి. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలు పార్టీ రహితంగా జరిగినప్పటికి ఆ పార్టీ బలపర్చిన వారే మూడింట రెండోంతుల మంది జయ కేతనం ఎగుర వేశారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ సర్పంచ్ ఫలితాలే పునరావృతం అయ్యాయి. రామగుండం కార్పొరేషన్‌లో మొత్తం 60 వార్డుల్లో 30, మంచిర్యాలలో 60 డివిజన్లలో 46, నల్లగొండలో 48 వార్డుల్లో 27 స్థానాల్ని కాంగ్రెస్‌పార్టీ కైవసం చేసుకుంది. మహబూబ్ నగర్‌లో మొత్తం 60 స్థానాల్లో కడపటి వార్తలందే సరికి 43 స్థానాలకు ఫలితాలు వెల్లడయ్యాయి. అందులో కాంగ్రెస్‌కు 24స్థానాలు దక్కాయి. నిజామాబాద్, కరీం నగర్‌లలో బీజేపీ మెజార్టీ స్థానాలను దక్కించుకున్నా మేజిక్ ఫిగర్‌ను అందుకోలేకపోవడం తో ఇక్కడ మేయర్ ఎన్నిక రసవత్తరంగా మారనుంది.

ఇండిపెండెంట్లు, ఇతర పార్టీల అభ్యర్థుల మద్దతు కోసం ఆ పార్టీ పావులు కదుపుతోంది. కొత్తగూడెంలో ఒంటరిగా పోటీ చేసిన సీపీఐ మెజార్టీ స్థానాలను దక్కించుకుంది. మొత్తం 60 స్థానాల్లో కాంగ్రెస్, సీపీఐ చెరో 22 డివిజన్లలో విజయం సాధించారు. ఇక్కడ బీఆర్‌ఎస్ 8 స్థానాలను గెలిచి, సీపీఐకి మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించింది. దీనితో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ సీపీఐ వశం అయ్యింది. కాంగ్రెస్‌పార్టీ నేరేడుచర్ల, హుజూర్‌నగర్, హాలియా, కోదాడ, నందికొండ, చండూరు, చిట్యాల, భూత్పూర్, ధర్మపురి, భీంగల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, చొప్పదండి, సుల్తానాబాద్, చెన్నూరు, మంథని, హుస్నాబాద్, మరిపెడ, డోర్నకల్, నారాయణఖేడ్, సంగారెడ్డి, ఆందోలు–జోగిపేట, సదాశివపేట, రామాయంపేట, హుజూరాబాద్, కొల్లాపూర్, కల్వకుర్తి, మద్దూరు, పెబ్బేరు, స్టేషన్‌ఘన్‌పూర్, మధిర, అశ్వారావుపేట, ఇల్లెందు, ములుగు, యాదిగిరిగుట్ట, ఆలేరు మున్సిపాల్టీల్లో స్పష్టమైన మెజారిటీ సాధించింది.

గడ్డపోతారం, ఇంద్రేశం, అయిజ, తొర్రూర్, ఇబ్రహీంపట్నం, తిరుమలగిరి, ఆమన్‌గల్, సిరిసిల్ల సహా మొత్తం 14 మున్సిపాల్టీలను బీఆర్‌ఎస్ వశం చేసుకుంది. జోగులాంబ గద్వాల జిల్లాలోని వడ్డేపల్లి మున్సిపాల్టీలో ఫార్వర్డ్ బ్లాక్ మెజార్టీ స్థానాలను దక్కించుకుంది. దేవరకద్ర, అలంపూర్, దేవరకొండ, ఆలియాబాద్, కోహీర్, కేసముద్రం, ఆసిఫాబాద్, అమరచింత, గద్వాల, క్యాతనపల్లి, జనగామ, జిన్నారం, నర్సాపూర్, జమ్మికుంట, వేములవాడ, రాయికల్, జహీరాబాద్, బెల్లంపల్లిల్లో ఏపార్టీకి స్పష్టమై మెజార్టీ రాలేదు. ఇండిపెండెంట్లు ఇతర పార్టీల అభ్యర్థుల మద్దతుపై ఇక్కడ ఎవరికి అధికారం దక్కనుందో ఈ నెల 13న తేలనుంది.

క్యాంపులు నడిపితే చర్యలు : ఎస్ఈసీ

క్యాంప్ రాజకీయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను ఎన్నికల సంఘం ఆదేశించింది. నిఘా, తనిఖీ బృందాలను మరింత అప్రమత్తం చేయాలని సూచించింది. ఈనెల 16న ఛైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని ఎస్ఈసీ స్పష్టం చేసింది. ఎన్నిక ధ్రువపత్రం స్వయంగా విజేతలకే అందచేయాలని తెలిపింది. ఎన్నికల కోడ్‌కు కట్టుబడి ఉంటామని విజేతలు డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించింది. బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమల్లో ఉంటుందనీ, ముగ్గురికి మించి గుంపుగా ఉండరాదని పేర్కొంది.

ముందస్తు అనుమతి లేకుండా ఎన్నికల కోడ్ ఉల్లంఘించేలా ప్రయివేట్, టూరిస్ట్ బస్సులు, ఇతర వాహనాల్లో వెళ్లవద్దని పేర్కొంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన విజేతలు, పార్టీలకు వెంటనే నోటీసు ఇవ్వాలని జిల్లా అధికారులను ఎస్ఈసీ ఆదేశించింది. కోడ్ ఉల్లంఘిస్తే డిక్లరేషన్, ఎన్నికల నిబంధనల మేరకు విజేతలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఆయా జిల్లాల్లో జరుగుతున్న పరిణామాలపై ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలని ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లను ఆదేశించింది.

త్వరలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు

సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు దక్కించుకుని జోష్‌లో ఉన్న కాంగ్రెస్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు వెళ్లాలని భావిస్తోంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సైతం దీనికి సానుకూలంగా ఉన్నట్టు సమాచారం. ఇప్పటికే రిజర్వేషన్ల డ్రాఫ్ట్ లిస్ట్‌ను ప్రభుత్వానికి, సీఎంకు అధికారులు అందించారు. రెండు విడతలుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) భావిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదిస్తే మార్చి మొదటి వారంలో షెడ్యూల్ విడుదల చేసే అవకావం ఉందని తెలుస్తోంది.

## తిరుగులేని పురాధీశుడు..




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ‘తిరుగులేని పురాధీశుడు...’ అప్పుడెప్పుడో 20 ఏండ్ల క్రితం నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని ఉద్దేశించి పత్రికల్లో ప్రచురితమైన వార్తలకు శీర్షిక ఇది. ఆనాటి మున్సిపాల్టీలు, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. మళ్లీ ఇప్పుడు, ఇన్నాండ్లకు అదే స్థాయిలో అధికార హస్తం పార్టీ మున్సి‘పోల్స్’లో తన సత్తా చాటింది. ముఖ్యమంత్రిగా... మున్సిపల్ మంత్రిగా రేవంత్ రెడ్డి ఈ ఎన్నికల్లో తనదైన ముద్ర వేసి.. పార్టీని విజయతీరాలకు చేర్చారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవటంతోపాటు స్వయంగా రంగంలోకి దిగి ప్రచారం చేయటం ద్వారా పార్టీ విజయంలో సీఎం కీలకపాత్ర పోషించారు. కాంగ్రెస్‌లో సహజసిద్ధంగా ఉండే అంతర్గత విబేధాలు, కుమ్ములాటలను నియంత్రించటం, నివారించటం పై మొదటి నుంచి దృష్టి సారించిన ఆయన... తోక జాడించిన నేతలపై ‘తనదైన’ వ్యూహాన్ని పన్ని వారి నుంచి సహాయ నిరాకరణ, ధిక్కారం లేకుండా చూసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి తదితరులను సైతం ఒకే తాటిపై నడిపించటం ద్వారా ఎక్కడా ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా చేసుకున్నారు. యధారాజా.. తధా ప్రజా అన్నట్టు క్షేత్రస్థాయి క్యాడర్ వరకూ ఇదే సూత్రం అమలైందని అధికార పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ కారణంగానే అసెంబ్లీ ఉప ఎన్నికలు, పంచాయతీతోపాటు ఇప్పుడు పురపాలికల్లోనూ అధికార పార్టీ హవా కొనసాగిందని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడ్డారు. మరోవైపు ప్రతీ పట్టణాన్ని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతామంటూ సీఎం హామీ ఇవ్వటం కాంగ్రెస్ ఓటు బ్యాంకును మరింత పెంచిందన్నది విశ్లేషకుల అభిప్రాయం. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా... ప్రతి పట్టణానికి ఒక మాస్టర్ ప్లాన్ ప్రకటన, ఫ్యూచర్ సిటీ ఏర్పాటు తదితరాంశాలపై సీఎం విస్తృతంగా ప్రచారం చేశారు. పట్టణాల్లోని 30 లక్షల మంది పేదలకు రేషన్ కార్డులు, నిరుపేదలందరికీ సన్న బియ్యం, పట్టణాల్లో ప్రగతి పనులకు రూ. 17 వేల కోట్ల కేటాయింపు, ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలు, గురుకులాల్లో చదువుతున్న 7.5 లక్షల మంది విద్యార్థులకు 40 శాతం కాస్మొటిక్ చార్జీల పెంపు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు, ఆర్టీసీలో ప్రతి మహిళకు ఉచిత రవాణా, పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, పేదవాడికి సొంతింటి కల నెరవేర్చేం దుకు ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పరిమితి రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల పెంపు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు వంటి ప్రగతి పనులకు మున్సిపల్ ప్రాంతాల్లోని ప్రజలు సంపూర్ణంగా ఆమోదం తెలిపారని గాంధీ భవన్ వర్గాలు వివరించాయి. అందుకే కాంగ్రెస్‌కు ఇంతటి ఘన విజయం దక్కిందని పేర్కొన్నాయి. అసెంబ్లీ ఉప ఎన్నికలు, పంచాయతీ, మున్సిపల్ ఎలక్షన్ల ఫలితాలు సీఎం రేవంత్ రెడ్డి చరిష్మాను మరింత పెంచాయి. ఈ జోష్‌లో అధికార పార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసీతోపాటు గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల కు రంగం సిద్ధం చేయనుందని సమాచారం. ఇందుకు సంబంధించిన కార్యాచరణను కాంగ్రెస్ త్వరలోనే ప్రకటించనుంది.

## మెరుగైన ఫలితాలు సాధించాం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలను సాధించామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) అన్నారు. బీఆర్‌ఎస్‌కు మద్దతుగా అండగా నిలబడ్డ నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అధికార పార్టీ ఎన్ని రకాలుగా బెదిరింపులు, దాడులు, ప్రలోభాలకు గురిచేసిందనీ, ప్రజల మనసు గెలవడంలో విఫలమైందని విమర్శించారు. పంచాయతీ ఎన్నికల్లో నాలుగు వేలకుపైగా సర్పంచ్ స్థానాలను బీఆర్‌ఎస్ గెలిచిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ 15 మున్సిపాల్టీలను గెలిచిందని వివరించారు. హంగ్ వచ్చిన వాటిలో 10, 15 మున్సిపాల్టీల్లో తమకు అవకాశముందని చెప్పారు. రాష్ట్రంలో డబ్బు, మద్యం, అధికార యంత్రాంగ దుర్వినియోగం పరాకాష్టకు చేరాయని అన్నారు. అయినా ఓటర్లు భయపడకుండా బీఆర్‌ఎస్‌కు ఓటు వేశారని చెప్పారు.

కాంగ్రెస్ బేరసారాలు, ఎత్తుకుపోవడాలు, పోలీసులను పంపించి బెదిరించడాలు మొదలయ్యాయని అన్నారు. సింగరేణి బొగ్గు కుంభకోణం రూ.ఆరు వేల కోట్లలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బామ్మర్ది సృజన్‌రెడ్డి కీలక సూత్రధారిగా ఉన్నారని ఆరోపించారు. క్యాతనపల్లి మున్సిపాల్టీలో సీపీఐ తమకు మద్దతిచ్చిందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో తాను మాట్లాడాననీ, కొత్తగూడెంలో హంగ్ వచ్చిందనీ, తాము మద్దతిస్తామని హామీ ఇచ్చానని వివరించారు. సింగరేణిలో జరుగుతున్న కుంభకోణాలు, అరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే ఆ పార్టీతో కలిసి పనిచేస్తామని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీని ఎండగడతామనీ, వాటిని నిరోధించడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. బీఆర్‌ఎస్‌కు మంచి భవిష్యత్తు ఉంన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామేనని చెప్పారు. కాంగ్రెస్‌ను గద్దెదించే శక్తి, బీజేపీని నిరోధించే శక్తి బీఆర్‌ఎస్‌కే ఉందని అన్నారు.

హైదరాబాద్ కార్పొరేషన్‌గానీ, మిగతా వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లు గానీ, జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలు గానీ ఇదే ఉత్సాహంతో ముందుకు పోతామని చెప్పారు. తానే రాజు తానే మంత్రి అనుకున్న వాళ్లను ఎంతో మందిని చూశామని అన్నారు. పిచ్చి తుగ్లక్‌లు చాలా మంది ఉంటారనీ, అలాంటి వారు వస్తుంటారు, పోతుంటారనీ, ఎవరూ శాశ్వతం కాదన్నారు.

ఈ దేశం చాలా గొప్పదనీ, ప్రజల చైతన్యాన్ని ఎవరైనా తక్కువ అంచనా వేయొద్దని కోరారు. రేవంత్‌రెడ్డికి పాలన మీద నమ్మకముంటే పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యే కెపి వివేకానంద, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, బీఆర్‌ఎస్ నాయకులు రాకేశ్, బాలరాజు యాదవ్, బొమ్మెర రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో కేసీఆర్‌దే హవా




మెదక్ :అమృత్ తెలంగాణ: ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మధ్య హొరాహొరీ పోరు సాగింది. 19 మున్సిపాలిటీలు ఉండగా చెరి సగం మున్సిపాలిటీలు స్వాదీనం చేసుకున్నాయి. 7 మున్సిపాలిటీలు కాంగ్రెస్, 7 మున్సిపాలిటీలు బీఆర్‌ఎస్ కైవసం చేసుకున్నాయి. 5 హంగ్ ఏర్పడ్డాయి. సిద్దిపేట జిల్లాలో చేర్యాల, దుబ్బాక, గజ్వేల్ మున్సిపాలిటీలను బీఆర్‌ఎస్ కైవసం చేసుకోగా హుస్నాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ దక్కించుకున్నది. మెదక్ జిల్లాలో 4 మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించగా అందులో మెదక్ మున్సిపాలిటీలో ఏ పార్టీకి సరియైన మెజార్టీ లేకపోవడంతో హంగ్ ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. నర్సాపూర్ మున్సిపాలిటీ సైతం కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు అధికారం చేపట్టే మాజిక్ ఫిగర్ లేకపోవడంతో తప్పని సరిగా బీజేపీ పార్టీ మద్దతు అవసరం ఏర్పడింది. రామాయంపేట మున్సిపాలిటీని కాంగ్రెస్, తూప్రాన్ మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ పార్టీలు చైర్మన్ పీఠం దక్కించుకున్నాయి.

సంగారెడ్డి జిల్లాలో అందోల్–జోగిపేట కాంగ్రెస్, గడ్డపోతారం బీఆర్‌ఎస్, గుమ్మడిదల బీఆర్‌ఎస్, ఇంద్రేశం బీఆర్‌ఎస్, కోహీర్ కాంగ్రెస్, నారాయణఖేడ్ కాంగ్రెస్, సదాశివపేట కాంగ్రెస్, సంగారెడ్డి మున్సిపాలిటీ కాంగ్రెస్ దక్కించుకుంది. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో స్వతంత్రులు ఎటు వైపు మొగ్గుతే వారు చైర్మన్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. జిన్నారంలో బీజేపీ, స్వతంత్ర అభ్యర్థులు ఎవరికి మద్దతు ప్రకటిస్తే వారు చైర్మన్ అవుతారు. జహీరాబాద్‌లో బీజేపీ, ఎంఐఎం, ఇండిపెండెంట్లు కీలకం అయ్యారు. మెదక్ మున్సిపాలిటీలో బీజేపీ, స్వతంత్ర అభ్యర్థి ఎవరికి మద్దతు ఇస్తే వారే చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంటారు. నర్సాపూర్‌లోనూ అదే పరిస్థితి ఉంది. పీఠాలు దక్కించుకునేందుకు గెలిచిన కౌన్సిలర్లను క్యాంపులకు ఆయా పార్టీలు తరలించాయి. ఈ క్రమంలో ఆయా మున్సిపాలిటీల్లో ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. స్వతంత్రుల్లో చాలా మంది మద్దతు ఇవ్వాలంటే చైర్మన్ పీఠం తమకే ఇవ్వాలని పట్టుబడుతుండటంతో మున్సిపల్ రాజకీయం మరింత రంజుగా మారింది. సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చైర్మన్, వైస్ చైర్మన్ అభ్యర్థులను ప్రకటించారు.

## ‘కొత్తగూడెం’లో కాంగ్రెస్-సీపీఐలకు సమానంగా సీట్లు

ఖమ్మం : అమృత్ తెలంగాణ:ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు మున్సిపాలిటీల్లో విజయబావుటా ఎగురవేసిన కాంగ్రెస్ కొత్తగూడెం నగరపాలక సంస్థలో మాత్రం సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటోంది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ‘హస్తం’ హవా సాగింది. కొత్తగూడెం నగరపాలక సంస్థలో సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు హోరాహోరీగా తలపడ్డాయి. కొత్తగూడెం నగర ఓటర్లు రెండు పార్టీల పట్ల ఎటువంటి వివక్ష చూపకుండా సరి సంఖ్యలో చెరో 22 చొప్పున ఆయా పార్టీల అభ్యర్థులను గెలిపించారు. ఇక్కడ కాంగ్రెస్ మద్దతుతో సీపీఐ (ఎం) ఒక డివిజన్‌ను కైవసం చేసుకుంది. సింగిల్‌గా ఏ ఒక్క పార్టీ మేజిక్ ఫిగర్ 31ని చేరుకోలేకపోవడంతో సంకీర్ణ పాలకవర్గం ఏర్పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎనిమిది స్థానాల్లో గెలిచిన బీఆర్‌ఎస్, ఆరు డివిజన్లలో నెగ్గిన స్వతంత్ర అభ్యర్థులు కీలకంగా మారనున్నారు. సీపీఐ, బీఆర్‌ఎస్ ఏకమైతే 30 సీట్లకు చేరుకుంటాయి. మేజిక్ ఫిగర్ 31కి ఒక సీటు తక్కువవుతుంది. ఎక్స్ అఫీషియో మెంబర్‌గా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఓటుతో మేజిక్ ఫిగర్‌ను చేరుకోవచ్చు. లేదంటే బీఆర్‌ఎస్‌తో పాటు స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన ఆరుగురిలో కనీసం ముగ్గుర్నైనా తమ వైపుకు తిప్పుకుంటే సీపీఐ నూతన నగరపాలక సంస్థ తొలి మేయర్ పీఠాన్ని అధిష్టించవచ్చు. కాంగ్రెస్ కొత్తగూడెం నగరపాలక సంస్థ పీఠాన్ని దక్కించుకోవాలంటే సీపీఐ(ఎం)తో కలిపి ఇప్పుడు తనకున్న బలం 23 సీట్లు కాగా స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన ఆరుగురిని తన వైపు తిప్పుకోవడంతోపాటు



బీఆర్‌ఎస్ నుంచి గెలిచిన 8 మందిలో కనీసం ఇద్దరినీ తమ వైపు మలుపుకోవాలి. కొత్తగూడెం నగరపాలక సంస్థ మినహా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎన్నికలు జరిగిన ఏడు మున్సిపాలిటీలను కాంగ్రెస్ స్పష్టమైన మెజార్టీతో ‘చే’ జిక్కించుకుంది.

# మున్సిపల్ పరోక్ష ఎన్నికలకు కట్టుదిట్టమైన నిబంధనలు

## -- సెక్షన్ 163 అమలు జిల్లా కలెక్టర్ రాజర్షి షా





మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం స్థానిక టిటిడిసిలో మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులలో గెలుపొందిన అభ్యర్థులకు ఎన్నికల సాధారణ పరిశీలకులు హనుమంత్ నాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఇండిపెండెంట్ అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలను అందజేసిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా. పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, నోడల్, ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల పరోక్ష ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ఈ నెల 16న జరగనున్న పరోక్ష ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక నిబంధనలు అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 163 కఠినంగా అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. ముందస్తు అనుమతి లేకుండా బహిరంగ లేదా ప్రైవేట్ ప్రదేశాల్లో ముగ్గురికి మించి గుమికూడరాదని స్పష్టం చేశారు. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళి (వీజజ) ఉల్లంఘనగా పరిగణించబడుతుందని హెచ్చరించారు. రాజకీయ శిబిరాలు, అనధికార సమావేశాల నిర్వహణపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. ప్రైవేట్, టూర్ వాహనాల వినియోగంపై తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఇందుకోసం ఎన్‌ఫోర్స్‌మెంట్, సర్వైలెన్స్ బృందాలను అప్రమత్తం చేసినట్లు వివరించారు. ఎన్నికైన అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటించాలని తెలిపారు. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వచ్చాయని, ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు కొనసాగుతాయని చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# గంజాయి తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్

నాలుగు కిలోల గంజాయి పట్టివేత

మోటార్ సైకిల్, రెండు సెల్ ఫోన్లు సీజ్, ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు

కోర్టుకు రిమాండ్ ఉట్నూర్ సిఐ ఎం ప్రసాద్




అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి : ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ నందు ఉట్నూరు సిఐఎం ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం ఈరోజు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు మార్కగూడ గ్రామపంచాయతీ నవగూడకు చెందిన కొడప రమేష్ అలియాస్ కొడప గంగు, కుంర గంగారం మరియు మార్కాపూర్ కొలంగూడకు చెందిన కుమురం కృష్ణ ముగ్గురు కలిసి నవగూడ నుండి ఒక మోటార్ సైకిల్ పై గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం అందింది. ఈ మేరకు సిఐ ఎం ప్రసాద్ ఇంద్రవెల్లి ఎస్ఐ ఈ సాయన్న, పోలీసులు ఇంద్రవెల్లి స్మశానవాటిక వద్ద వారి కోసం వేచి ఉ ండగా మధ్యాహ్నం సుమారు ఒంటిగంట ప్రాంతంలో వారు అక్కడికి చేరుకున్నారు. వారిని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద నుండి దాదాపు నాలుగు కిలోల గంజాయి, ఒక మోటార్ సైకిల్ మరియు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగింది. అనంతరం నిందితులను మరియు స్వాధీనం చేసిన ప్రాపర్టీని పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారి పై కేసు నమోదు చేసి ఉట్నూర్ కోర్టుకు రిమాండ్ నిమిత్తం తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై ఈ సాయన్న పాల్గొన్నారు.

# జిల్లాలో మున్సిపల్ కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతం

## : జిల్లా కలెక్టర్ అభిలాషా అభినవ్



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో మున్సిపల్ కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాషా అభినవ్ తెలిపారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొన్న సిబ్బంది క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసి మొత్తం ప్రక్రియను సాఫీగా పూర్తి చేశారని కలెక్టర్ అభినందించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిం చడం వలన కౌంటింగ్ విజయవంతమైందని వెల్లడించారు. ఈ సందర్భంగా కౌంటింగ్‌లో పాల్గొన్న సిబ్బంది, భద్రతా సిబ్బంది, సంబంధిత అధికారులందరికీ కలెక్టర్ ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ విజయం.. నాయకుల సంబరాలు




తిమ్మాజిపేట :అమృత్ తెలంగాణ: నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ లో 24 వార్డులకు 18 వార్డులు విజయం సాధించడంతో శుక్రవారం రాత్రి తిమ్మాజిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ప్రధాన అర్వాదారిపై అంబేద్కర్ విగ్రహం సమీపంలో బాణాసంచాలు పేల్చి సీట్లను పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ కు పట్టం కట్టినట్లు మైనార్టీ జిల్లా నాయకులు షేక్ ముబారక్ మార్కెట్ డైరెక్టర్ చెవ్వ మాధవులు అన్నారు. ఈ కార్యక్రమంలో హర్షవర్ధన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, బైరపాగరాజు, మీదింటి సురేందర్, కాకి నాగేష్, దానం బాలకృష్ణ, గోవింద నాయక్, సత్యం నాయక్, షేక్ బాబా తదితరులు వున్నారు.

# మక్తల్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం



మక్తల్ :అమృత్ తెలంగాణ: మక్తల్ మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికలలో భాగంగా శుక్రవారం వారం జరిగినఎన్నికల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేసింది. ఈనెల 11 న జరిగిన మక్తల్ మున్సిపల్ ఎన్నికలలో 16 వార్డులకు గాను 15 వార్డులలో ఎన్నికలు జరిగాయి. ఇందులో భాగంగా ఓట్ల లెక్కింపలో 1,2,4 వార్డులలో బిజెపి విజయం సాధించగా, మిగిలిన 12 వార్డులలో కాంగ్రెస్ విజయం సాధించింది.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు.. వ్యక్తికి తీవ్ర గాయాలు



మిడ్జిల్ : అమృత్ తెలంగాణ:రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం మండలంలోని వాడియాల కే ఎల్ ఐ కాల్వ దగ్గర జడ్చర్ల-కల్వకుర్తి ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్ కర్నూలు జిల్లా తిమ్మాజిపేట మండలం నేరేళ్లపల్లి గ్రామానికి చెందిన సాకలి ప్రేమ్ కుమార్ జడ్చర్ల నుండి స్కూటీపై మిడ్జిల్ కు వస్తుండగా కల్వకుర్తి నుండి జడ్చర్ల వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. దీంతో ప్రేమ్ కుమార్ కు తీవ్ర గాయాలయ్యాయి. కాగా చికిత్స కోసం 108 వాహనంలో జడ్చర్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటన పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివనాగేశ్వర్ నాయుడు తెలిపారు.

# మహిళ సంఘాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం



మిడ్జిల్ :అమృత్ తెలంగాణ: గ్రామాలకు దూరంగా, అడవులలో ఉంటున్న గిరిజన మహిళ సంఘాల బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని సర్పంచ్ ధర్మానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఈదుల బాయి తండా గ్రామపంచాయతీలో మహిళ సమైక్య భవనం నిర్మాణానికి వార్డు మెంబర్లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధర్మానాయక్ మాట్లాడుతూ.. తాండాలలో మహిళా సంఘాలు బలోపేతం చేయడం కోసమే జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మహిళ సమాఖ భవనానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మహిళలంతా ఐకమత్యంతో సంఘాలు ఏర్పడి బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. గిరిజన మహిళల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొస్తుందని చెప్పారు. తండాలు అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క-సారలమ్మ ఆవరణలో నాగేంద్రుడు ప్రతిమ లభ్యం



మల్హర్ రావు : అమృత్ తెలంగాణ:మండలంలోని దుబ్బపేట గ్రామపరిదిలోని పంటపొలాల్లో సమ్మక్క-సారలమ్మ గద్దెల ఆవరణలో నాగేంద్రుడు ప్రతిమ బయటపడింది. ఇది బంగారుది.. లేదు వెండిది.. కాదు పంచాలోహం కావచ్చని పలువురు అభిప్రాయం వెలిబుచ్చుతున్నారు. దీని బరువు సుమారుగా 100 నుంచి 200 గ్రాములు ఉండవచ్చని పలువురు భావిస్తున్నారు. అయితే చిన్నతూండ్ల గ్రామానికి చెందింన కోట శిరిషకు రెండు రోజులుగా నాగేశ్రీద్రుడు పూనకమైనట్లుగా తెలిపారు.

# 44 వ వార్డులో విజయోత్సవ ర్యాలీ నిర్వహించినందుకు గాను కేసు నమోదు.

నిబంధనలకు విరుద్ధంగా డీజే ఏర్పాటు చేసి విజయోత్సవ ర్యాలీ నిర్వహణ.

ఆటో మరియు డీజే సీజ్.

గెలిచిన అభ్యర్థి మరియు ఇద్దరిపై కేసు.

రోడ్డు ను అడ్డగించి నందుకు, సౌండ్ పొల్యూషన్ మరియు

ఎన్నికల నియమ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు నమోదు.

ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు.




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : మున్సిపాలిటీ పరిధిలో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదు, సంబంధిత అధికారుల అనుమతి తీసుకున్న తర్వాత నిర్దేశించిన రోజు మాత్రమే గెలుపొందిన వార్డు సభ్యులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలి. నిబంధనలకు విరుద్ధంగా ఆదిలాబాద్ పట్టణంలోని బుక్తాపూర్ నందు 44 వ వార్డులో కౌన్సిలర్ గా గెలుపొందిన అభ్యర్థికి అనుకూలంగా డీజే ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ షేక్ షోహేబ్, షేక్ ఇమ్రాన్ మరియు గెలిచిన అభ్యర్థి మహమ్మద్ రోహిత్ లపై కేసు నమోదు చేయడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా విజయోత్సవ ర్యాలీ నిర్వహించినందుకు గాను ముగ్గురితోపాటు పాల్గొన్న వారిపై రోడ్డును అడ్డగించినందుకుగాను సౌండ్ పొల్యూషన్ తో పాటు ఎన్నికల నియమ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు నమోదు చేసినట్లు టూ టౌన్ సీఐ కే నాగరాజు తెలిపారు.

కేసు నమోదు చేయబడిన వారి వివరాలు.

1) మహమ్మద్ రోహిత్ s/o మహమ్మద్ మసూద్ (వార్డు కౌన్సిలర్ గా గెలిచిన అభ్యర్థి)

2) షేక్ షోహిబ్ s/o షేక్ రహీం

3) షేక్ ఇమ్రాన్ r/o డాల్డా కంపెనీ.

గెలుపొందిన కౌన్సిలర్లు కు సంబంధించి టపాకాయలు పేల్చడం ర్యాలీలు నిర్వహించడం డీజేలో ఏర్పాటు చేయడం ఇలాంటివి నిషేధమని తెలిపినప్పటికీ తెలియజేసినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కేసుల తప్పవని హెచ్చరించారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు.

# సిపిఎం కు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు

## కాంగ్రెస్ అసమర్థత వల్లే బీజేపీ గెలుపు



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : సిపిఎం పోటీ చేసిన రెండు వార్డులో సిపిఎం కు ఓటు వేసిన ప్రజలకు సిపిఎం జిల్లా కమిటీ ధన్యవాదాలు తెలియజేస్తుంది . డబ్బు ,కులం ,మతం కు లొంగ కుండా నిఖార్సైన ఓట్లు సిపిఎం కు పడ్డాయి .సిపిఎం పార్టీ ఈ ఎన్నికల్లో సైద్ధాంతిక రాజకీయ పోరాటం చేసింది . కాంగ్రెస్ అసమర్ధత ,లౌకిక పార్టీల ను కలుపు కొని పని చేయకపోవడం వల్లనే బీజేపీ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకునే పరిస్థితి వచ్చిందని సిపిఎం జిల్లా కమిటీ అభిప్రాయపడుతోంది . బీజేపీ విజయం లౌకిక వాదానికి ,భారత రాజ్యాంగానికి గొడ్డలి పెట్టు లాంటిది . పట్టణ ప్రజల ఆకాంక్షలయిన సిమెంట్ పరిశ్రమను తెరిపించి ,విమానాశ్రయం నిర్మించి ,ఆదిలాబాద్ నుండీ ఆర్మూర్ వరకు రైల్వే లైన్ మంజూరు చేసి బీజేపీ చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు . అభివందనలతో దర్శనాల మల్లేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి

# జిల్లాలో మున్సిపల్ కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : జిల్లాలో మున్సిపల్ కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొన్న సిబ్బంది క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసి మొత్తం ప్రక్రియను సాఫీగా పూర్తి చేశారని ఆయన అభినందించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించడం వలన కౌంటింగ్ విజయవంతమైందని వెల్లడించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను విజయవంతంగా పూర్తి చేసినందుకు అన్ని శాఖల అధికారులకు అభినందనలు తెలిపారు. మద్దతు అందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, కౌంటింగ్‌లో పాల్గొన్న సిబ్బంది, భద్రతా సిబ్బంది, సంబంధిత అధికారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆదిలాబాద్‌లో విభిన్న తీర్పు




ఆదిలాబాద్ :అమృత్ తెలంగాణ: మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఆదిలాబాద్ జిల్లాలో ప్రజలు విభిన్న తీర్పు ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలోని 10 మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్‌లలో ఒక కార్పొరేషన్, మూడు మున్సిపాలిటీలను కాంగ్రెస్ హస్తగతం చేసుకుంది. మిగతా ఏడు మున్సిపాలిటీల్లో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. ఏ పార్టీకీ అధిక స్థానాలు లభించలేదు. బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో సైతం బీజేపీ సత్తా చాటుకోలేకపోయింది. మంచిర్యాల నియోజకవర్గంలో మంచిర్యాల కార్పొరేషన్‌తో పాటు లక్షెట్టిపేట మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేసింది. చెన్నూర్ నియోజకవర్గంలోని చెన్నూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం కాగా క్యాత్‌పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ అత్యధిక స్తానాలు స్థానాలు కైవసం చేసుకుంది. బెల్లంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్య హంగ్ ఏర్పడింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 10 మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్ పరిధిలోని 268 వార్డులు, 60 డివిజన్లకు ఎన్నికలు నిర్వహించగా నిర్మల్, చెన్నూర్, లక్షెట్టిపేట, మంచిర్యాల కార్పొరేషన్ హస్తగతం చేసుకుంది. ఇతర ఏడు మున్సిపాలిటీల్లో పట్టణ ప్రజలు విభిన్న తీర్పును ఇచ్చారు. ఏ పార్టీకి అత్యధిక స్థానాలు రాకపోవడంతో హంగ్ ఏర్పడింది. మంచిర్యాల కార్పొరేషన్‌లో 60 డివిజన్‌లు ఉండగా 44 డివిజన్లలో కాంగ్రెస్ గెలుపొందగా 8 బీఆర్ఎస్ 5 బీజేపీ, 3 ఇతరులు గెలుపొందారు. దీంతో కాంగ్రెస్ మొదటి ఆరిగా మంచిర్యాల కార్పొరేషన్‌ను కైవసం చేసుకుంది.

క్యాతన్‌పల్లిలో బీఆర్ఎస్, సీపీఐ హవా

మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో 22 వార్డులు ఉండగా 7 కాంగ్రెస్, 10 బీఆర్ఎస్ గెలుపొందింది. కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి నియోజకవర్గంలోని మున్సిపాలిటీలో 4 వార్డులు సీపీఐ గెలుపొందడంతో బీఆర్ఎస్, సీపీఐ కలిసి మున్సిపల్‌పై జెండా ఎగుర వేయనున్నాయి. నిర్మల్ జిల్లా బీజేపీ ఎమ్మెల్యే ఉన్న ముధోల్ నియోజకవర్గంలోని భైంసా మున్సిపాలిటీలో 26 వార్డులకు గాను కాంగ్రెస్ ఒకే స్థానానికి పరిమితం కాగా బీజేపీ 6 స్థానాలు కైవసం చేసుకోగా, బీఆర్ఎస్ కనుమరుగైంది. అత్యధికంగా ఎంఐఎం 12 స్థానాలు గెలుపొందగా 7 వార్డుల్లో స్వతంత్ర అభ్యర్థులు ఘన విజయం సాధించారు.

# భువనగిరి మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం..






భువనగిరి :అమృత్ తెలంగాణ: తెలంగాణ రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భువనగిరి మున్సిపాలిటీలో 35 వార్డులకు గాను వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. బిఆర్ఎస్ పార్టీ నాలుగు, బిజెపి నాలుగు, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఐదు స్థానాలను కైవసం చేసుకున్నారు. గెలిచిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి.

ఒకటవ వార్డు బిఆర్ఎస్ -- ఏలే భువనేశ్వరి,
కాంగ్రెస్ -- పోలిశెట్టి అనిల్,
మూడవ వార్డు కాంగెస్ -- పాల్య వెంకటేష్,
నాలుగో వార్డ్ స్వసంత అభ్యర్థి -- అరుణ పూర్ణ చందర్,
ఐదవ వార్డు బిజెపి -- తుమ్మల నాగేష్ యాస్మిన్,
ఆరవ వార్డు కాంగ్రెస్- జంగిటి వినోద్,
ఏడవ వార్డు కాంగ్రెస్ -- కుక్కదువు సోమయ్య పద్మ,
ఎనిమిదవ వార్డు ఇండిపెండెంట్ -- తాహేరా బబ్లు,
9వ వార్డు కాంగ్రెస్- బొంతల నరసింహ,
పదవ వార్డు కాంగ్రెస్ బింగి నరేష్,
11వ వార్డు కాంగ్రెస్ గంజి శ్రీవాణి గణేష్ రెడ్డి,
12వ వార్డు కాంగ్రెస్ తోటకూరి విజయలక్ష్మి వెంకటేశం యాదవ్,
13వ వార్డు కాంగ్రెస్ గుర్రాల సంతోష శ్రీనివాస్,
14 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి తుమ్మేటి పాండు యాదవ్,
15 వ వార్డు కాంగ్రెస్ నజియా రెహమాన్ జంగయ్య,
16 వ వార్డు. బీజేపీ బోజన శారద,
17 వ వార్డు చెన్న స్వాతి మహేష్,
18 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి పాశం అమర్ నాథ్,
19 వ వార్డు బీజేపీ బండారు స్వర్ణలత,
20 వ వార్డు కాంగ్రెస్ పచ్చల జగన్ మోహన్,
21 వ వార్డు బీజేపీ సుచరిత,
22 వ వార్డు కాంగ్రెస్ విఘ్నేష్
23 వ వార్డు బర్రె పూజిత జహంగీర్,
24 వ వార్డు కాంగ్రెస్ చల్లగుల కృష్ణవేణి రాఘుబాబు,
25 వ వార్డు కాంగ్రెస్ బెండ స్వరుప లాల్ రాజ్,
26 వ వార్డు బీఆర్ఎస్ చీమల రాజు యాదవ్,
27 వ వార్డు కాంగ్రెస్ బురనోద్దీన్,

28 వ వార్డు కాంగ్రెస్ సుదగాణి సరిత రాజు,
29 వ వార్డు కాంగ్రెస్ పొతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు,
30 వ వార్డు కాంగ్రెస్ లయిక్ అహ్మద్
31 వ వార్డు కాంగ్రెస్ సుమయ్య తపస్సుం,
32 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి బర్రె సంఘవి కరుణాకర్,
33 వ వార్డు బీఆర్ఎస్ నాకోటి నాగేష్
34 వ వార్డు కాంగ్రెస్ రాజ్యలక్ష్మి అమర్,
35 కాంగ్రెస్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ లు గెలుపొందారు.

కార్యకర్తలు ఆయా వార్డులలో ఘనంగా సంబరాలు నిర్వహించారు.

# నల్లగొండ కార్పొరేషన్ కాంగ్రెస్ కైవసం



హైదరాబాద్: అమృత్ తెలంగాణ:నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ చరిత్రలో నమోదైన మొట్టమొదటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నాయకత్వంలో పార్టీ అభ్యర్థులు మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుని కార్పొరేషన్‌పై పట్టు సాధించారు. నల్లగొండ మున్సిపాలిటీ కార్పొరేషన్‌గా మారిన తర్వాత జరిగిన ఈ తొలి ఎన్నికలను రాజకీయ పార్టీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి, విస్తృతంగా ప్రచారం నిర్వహించడంతో పాటు పకడ్బందీ వ్యూహంతో ముందుకు సాగారు. దిని ఫలితంగానే నల్లగొండ కార్పొరేషన్ కాంగ్రెస్ కైవసం చేసుకున్నాది.

# కౌంటింగ్‌కు ముందు విషాదం..బీజేపీ అభ్యర్థి మృతి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ఈ ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. 12,993 మంది అభ్యర్థుల భవితవ్యం మరికొన్ని గంటల్లో తేలనుంది. 136 కౌంటింగ్ కేంద్రాల్లో మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తయింది. ప్రస్తుతం సాధారణ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు జరుగుతోంది. 3 నుంచి 8 రౌండ్లలో ఫలితాలు వెలువడే అవకాశం ఉంది. ప్రధాన పార్టీల ప్రతిష్ఠకు ఈ ఎన్నికల ఫలితాలు అత్యంత కీలకం కావడంతో... అన్ని పార్టీల నేతలు, కార్యకర్తలు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు, ఎన్నికల కౌంటింగ్ రోజున ఒక విషాద ఘటన చోటుచేసుకుంది. మంచిర్యాల జిల్లా నుంచి షాకింగ్ వార్త వచ్చింది. లక్షెట్టిపేట 10వ వార్డు బీజేపీ అభ్యర్థి బత్తిని ఎల్లమ్మ అనారోగ్య కారణాలతో మృత్యువాత పడింది. కౌంటింగ్‌కు ముందే జరిగిన ఈ దుర్ఘటన ఆ వార్డును శోక సంద్రంలో ముంచెత్తింది.

# చౌటుప్పల్ 16వ వార్డులో సీపీఐ(ఎం) ఘన విజయం




చౌటుప్పల్ :అమృత్ తెలంగాణ: చౌటుప్పల్ మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ గా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) అభ్యర్థి బత్తుల జయమ్మ శుక్రవారం ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు భార్య వెన్ రెడ్డి సంధ్యపై ఆమె 374 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ ఎన్నికల్లో బత్తుల జయమ్మకు 817 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి వెన్ రెడ్డి సంధ్యకు 443 ఓట్లు లభించాయి. వార్డులో మొత్తం 1,272 ఓట్లు ఉండగా 1,260 ఓట్లు పోలయ్యాయి. వాటిలో 9 ఓట్లు రిజెక్ట్ కాగా, 6 ఓట్లు నోటాకు నమోదయ్యాయి.

ఈ విజయం చౌటుప్పల్ మున్సిపాలిటీలో సీపీఐ(ఎం)కు పూర్వ వైభవం తిరిగి వచ్చినట్లు ఉందని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. గెలుపు సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు బాణాసంచాలు కాలుస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. విజయం అనంతరం బత్తుల జయమ్మ వార్డు ప్రజల వద్దకు కృతజ్ఞతలు తెలుపుతూ ఇంటింటికి వెళ్లి పాదాభివందనం చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్,రాగిరి కిష్టయ్య,ఎండి

పాషా డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ నాయకులు బండారు నరసింహ,బత్తుల దాసు బీఆర్ఎస్ నాయకులు జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగులకు కేంద్రానికి విరాళం



సారంగాపూర్ :అమృత్ తెలంగాణ: మండలం లోని వైకుంఠపూర్ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులు సుంకరి శ్రీకాంత్ కుమారుడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో శుక్రవారం విరాళం రూ.5000/- అందజేసి అనంతరం భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విరాళ దాతకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రంలో నాయకులు నవీన్,ఐకెపి ఏపీఓ మాధురి,పిడబ్లుడి సీసీ భూమేష్,పలువురు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు పెద్ద పీట..



ముధోల్ :అమృత్ తెలంగాణ: గ్రామాల అభివృద్ధి కి పెద్ద పీట వేస్తున్నాని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గురువారం ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. ఆనంతరం ఆయన మాట్లాడారు.మండలంలోని రూ.1 కోటి 37 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టటం జరిగిందన్నారు.

రామ్‌టెక్ గ్రామంలో వీవో భవనం, సీసీ రోడ్డు నిర్మాణానికి, మచ్కల్ గ్రామంలో వీవో భవనం, సీసీ రోడ్డు పనులకు, ముద్గల్ గ్రామంలో వీవో భవనం ,సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. అలాగే సరస్వతినగర్ గ్రామంలో అంగన్‌వాడి భవనం, సీసీ రోడ్డు నిర్మాణానికి, బోరేగాం గ్రామంలో వీవో భవనం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.

చింతకుంట గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి, చింతకుంట తండాలో అంగన్‌వాడి భవన నిర్మాణానికి కూడా శంకుస్థాపనలు చేశారు. ఈ అభివృద్ధి పనులతో గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడి ప్రజలకు మరింత సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లవ కుమార్,ఎంపివో చంద్రశేఖర్ ఏపిఎం గురు చరణ్, ఏపీవో శిరీష రెడ్డి ఆయగ్రామాల సర్పంచులు గంగాధర్, ఆత్మస్వరుప్, అనురాధ గణపతి, లక్ష్మి గంగాధర్, కల్లేడ కిష్టయ్య,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి : సర్పంచ్ విజయ లక్ష్మణ్



సారంగాపూర్ :అమృత్ తెలంగాణ: యువత క్రీడల్లో రాణించాలని గ్రామ సర్పంచ్ విజయ లక్ష్మణ్ అన్నారు శుక్రవారం మండలంలోని మలక్ చించోలి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించి మాట్లాడారు. యువత చదువుతో క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యం తో పాటు స్నేహ సంబంధాలు మెరుగు పడతాయన్నారు. ముందుగా క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజే క్రికెట్ పోటీలు ప్రారంభించారు.

ఈ పోటీలు 4 రోజులపాటు కొనసాగుతాయి. ఈ పోటీల్లో 8 జట్లు పాల్గొననున్నాయి. గెలుపొందిన జట్లకు గ్రామానికి చెందిన బంగ్లా చిన్న గంగయ్య జ్ఞాపకార్థం మొదటి బహుమతి రూ.8100/-,రెండవ బహుమతి, ఎక్కిలేరి మల్లయ్య జ్ఞాపకార్థం రూ.5100/- మూడవ బహుమతి గ్రామ ఉప సర్పంచ్ దాసరి జ్యోతి మల్లేష్ రూ. 2500/- అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సంధ్యారాణి ,నాయకులు దాసరి మల్లేష్,కారోబర్ భోజన్న,గ్రామ పెద్దలు క్రీడాకారులు పాల్గొన్నారు.

# నేరుగా క్యాంపునకే..



ఇబ్రహీంపట్నం :అమృత్ తెలంగాణ: మొదటి విడత ఎన్నికల ప్రక్రియ ముగిసిన 12 వార్డుల్లో గెలిచిన అభ్యర్థులను ఆయా రాజకీయ పార్టీలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. కౌంటింగ్ కేంద్రం నుండి నేరుగా క్యాంపునకు తరలిస్తున్నాయి. కాంగ్రెస్ తరపున గెలిచిన ఐదుగురు అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థిని సైతం కౌంటింగ్ కేంద్రం నుంచే కాంగ్రెస్ అధిష్టానం తన ఆధీనంలోకి తీసుకుంది. ఇప్పటికే ఐదు స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించినప్పటికీ స్వతంత్ర అభ్యర్థినీ కూడా కాంగ్రెస్ రెబెల్ కావడంతో ఆ అభ్యర్థిని తన ఖాతాల వేసుకోవాలని చూస్తుంది. అందుకనే కౌంటింగ్ కేంద్రం నుంచి అతన్ని బయటికి రాకుండా తన క్యాంపు తరలించేందుకు కాంగ్రెస్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇక బీఆర్ఎస్ సైతం గెలిచిన ఐదుగురు అభ్యర్థులను మంచి రెడ్డి కిషన్ రెడ్డి తన ఆధీనంలోకి రప్పించుకున్నారు. అయితే బీజేపీ అభ్యర్థి ప్రయాణం ఎక్కడ అన్నది తీరాల్సి ఉంది.

# ఆలేరు మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం



ఆలేరు :అమృత్ తెలంగాణ: గత 15 రోజులుగా ఉత్కంఠ రేపిన ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 7 సీట్లు కైవసం చేసుకుని చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది. జిల్లా కేంద్రం భువనగిరిలో శుక్రవారం ఓట్ల లెక్కింపు జరిగింది. ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు ఇచ్చిన ఆలేరు పట్టణ ప్రజలకు ప్రభుత్వ విప్ కృతజ్ఞతలు తెలిపారు. గెలుపొందిన కాంగ్రెస్.బి. ఆర్. ఎస్. బిజెపి కౌన్సిలర్లకు అభినందనలు తెలిపారు. ఆలేరు పట్టణ అభివృద్ధికి కలిసికట్టుగా కౌన్సిలర్లు అందరు కృషి చేయాలని కోరారు. మొత్తం 12 వార్డులకు 7 కాంగ్రెస్ గెలుచుకో గా 3 బిఆర్ఎస్. 2 బిజెపి గెలుచుకుంది.మొత్తం ఓట్లు 12 వార్డులకు 11423 ఓట్లు కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి సిపిఐఎం నాలుగు పార్టీలకు వచ్చాయి.

ఇందులో 6193 ఓట్లతో కాంగ్రెస్ పార్టీకి. ముందంజలో ఉంది 3952 ఓట్లు బిఆర్ఎస్ వెనుకబడింది.కాంగ్రెస్ పార్టీకి 2241 ఎక్కువ ఓట్లు వచ్చాయి.దీంతో 20% ఓట్లు అధికంగా అధికార పార్టీ సాధించింది.కాంగ్రెస్ పార్టీకి 54.2 శాతం ఓట్లు బిఆర్ఎస్ పార్టీకి34.6 ఓట్లు బిజెపికి 9.7 (1103)ఓట్లు సిపిఐ ఎం పార్టీకి 1.5(175) ఓట్లు. వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎజాజ్ ఆలేరు పట్టణ ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని చెప్పారు.

# అల్లీపూర్ అంగన్వాడికి కుర్చీల వితరణ

రాయికల్ :అమృత్ తెలంగాణ: ఐసిడిఎస్ ప్రాజెక్టు జగిత్యాల ఆధ్వర్యంలో మండలంలోని అల్లీపూర్ అంగన్వాడి కేంద్రం-3లో సీడీపీవో మమత కుర్చీల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ్ లిమిటెడ్ సహకారంతో ప్రీ స్కూల్ పిల్లలకు 20 చిన్న కుర్చీలు, గర్భిణీలు, బాలింతలకు 4 కుర్చీలు, 2 జంబు కానలు అందజేశారు. ఈ సందర్భంగా తల్లులు, పిల్లలు సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ చంద్రశేఖర్, ఏరియా మేనేజర్ నరసింహ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధా,అంగన్వాడి టీచర్ గంగు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## రాయికల్ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ విజయవంతం



రాయికల్ : అమృత్ తెలంగాణ:రాయికల్ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో శాంతియుతంగా పూర్తైంది. నిర్ణీత మార్గదర్శకాలకు అనుగుణంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య కౌంటింగ్ నిర్వహించారు. ప్రత్యేక అధికారి,జడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో రిటర్నింగ్ అధికారులు ప్రతి టేబుల్ వద్ద లెక్కింపు విధానాన్ని సమీక్షించారు. తహసిల్దార్ నాగర్జున, మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు, ఎంపీడీవో బింగి చిరంజీవి మరియు ఇతర అధికారుల సమన్వయంతో ప్రక్రియ పారదర్శకంగా సాగింది. ప్రతి వార్డు ఫలితాన్ని అధికారికంగా ప్రకటించే ముందు రిటర్నింగ్ అధికారులు ధృవీకరణ చేసి అనంతరం ప్రకటించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా కౌంటింగ్ పూర్తి కావడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల నిర్వహణలో సహకరించిన సిబ్బంది,రాజకీయ పార్టీ ప్రతినిధులకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

## అల్లీపూర్ లో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ



చిన్నకోడూరు :అమృత్ తెలంగాణ: మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామంలో మొదటి వార్డులో నిమ్మకాయల మణెమ్మ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో శుక్రవారం గ్రామ సర్పంచ్ కుంభాల మణెమ్మశేఖర్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మన గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీకాంత్, వార్డు మెంబర్ శానకొండ రాజు, కొత్తకొండ మూర్తి, అక్కి తిరుపతి, గ్రామ యువకులు బోయ తిరుపతి, దొంతి అజయ్, సంగం శ్రీధర్, నిమ్మకాయల పరుశురాములు, స్వామి, పిల్లి అనిల్, కొంక వేణు, ఎగుర్ల అజయ్, చేలిమాల రుచిత్ రెడ్డి, వేణు, ప్రవీణ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అదృష్టం వరించింది.. టాస్ తో గెలిచిన ఎల్లవ్వ



సిద్దిపేట :అమృత్ తెలంగాణ: దుబ్బాక మున్సిపాలిటీ మూడో వార్డులో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కంకణాల ఎల్లవ్వ కు 266 ఓట్లు పోలవ్వగా, బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి సత్తు శ్రీలత కు 266 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండె మానస కు 193 ఓట్లు రాగా, స్వతంత్ర అభ్యర్థులైన అఫ్రీన్ కు 04, మఠం పద్మ 27,ఎండీ రెహన కు 127 ఓట్లు పోలయ్యాయి. ఇందులో బీఆర్ఎస్, బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థుల ఇద్దరికీ సమానమైన ఓట్లు పోలవ్వగా అధికారులు డ్రాద్వారా బీఆర్ఎస్పార్టీఅభ్యర్థి కంకణాలఎల్లవ్వను విజేతగా ప్రకటించారు.

## సింగరాయ గుట్టల పరిసరాల్లో పులి సంచారం...

కోహెడ :అమృత్ తెలంగాణ: సిద్దిపేట జిల్లాలోని కోహెడ మండల పరిధిలో ఉన్న సింగరాయ గుట్టల పరిసర ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. గురువారం పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, జిల్లా అటవీశాఖ అధికారి పద్మజ రాణి క్షేత్రస్థాయిలో పర్యటించారు. పులి పాదముద్రలు గుర్తించిన ప్రాంతాలను అధికారులు పరిశీలించారు. అలాగే పులి సంచరిస్తున్నట్లు భావిస్తున్న మార్గాలను కూడా ప్రత్యక్షంగా పరిశీలించి, అక్కడి పరిస్థితులపై అటవీశాఖ సిబ్బందితో చర్చించారు.

## మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ : ఇబ్రహీంపట్నంలో హోరాహోరి



ఇబ్రహీంపట్నం :అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠగా ఎదురు చూస్తున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో హోరాహోరి పోరు కొనసాగుతోంది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో మొత్తం 24 వార్డులకు గాను మొదటి విడత 12 వార్డుల ఓట్లు లెక్కింపు ప్రక్రియ పూర్తయింది. మొదటి రౌండులో బీఆర్ఎస్ ఐదు స్థానాల్లో విజయం సాధించింది. బీఆర్ఎస్ గెలిచిన అభ్యర్థుల్లో 4వ వార్డు కొంద్రు ప్రవీణ్ కుమార్ విజయం సాధించారు. 5 వార్డు జెర్కొని మమత, 7 వ వార్డు సుదర్శన్ రెడ్డి, 11 వ వార్డు కొంద్రు శ్రీలత, 12 వ వార్డు కొండిగారి త్రిలోక్ కుమార్ విజయం సాధించారు. కాంగ్రెస్ గెలిచిన ఐదు స్థానాల్లో.. 2వ వార్డు నీళ్ల బాను బాబు, 6 వ వార్డు మొహమ్మద్ అమీన బేగం, 8వ వార్డు వర్థ్య రాందాసు, 9వ వార్డు దారు రాఘవేందర్ రావు,

10వ వార్డు దొంతరమోని భార్గవి విజయం సాధించారు. ఇక బీజేపీ ఒకటవ వార్డులో ముత్యాల శ్యామల, 3వ వార్డు స్వతంత్ర అభ్యర్థి మురళీకృష్ణ విజయం విజయాన్ని సొంతం చేసుకున్నారు.

ఇక 13వ వార్డు నుంచి 24 వ వార్డు వరకు రెండో విడత కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఏడో వార్డులో ఉత్కంఠ రేపినప్పటికీ చివరికి రెండు ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి కమలాకర్ రెడ్డి పై సుదర్శన్ రెడ్డి విజయం సాధించారు.

## 4వ వార్డులో బీఆర్ఎస్ ఘన విజయం




రాయికల్ :అమృత్ తెలంగాణ: రెండవ దశ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాయికల్ పట్టణంలోని 4వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి తురగ సౌజన్య ప్రత్యర్థి పై 585 ఓట్ల అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ ఫలితంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఫలితాలు వెలువడిన వెంటనే కార్యకర్తలు పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద టపాకాయలు పేల్చి విజయోత్సవాలు నిర్వహించారు. మిఠాయిలు పంచుకుని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తురగ సౌజన్య మాట్లాడుతూ.. తనపై విశ్వాసం ఉంచి అత్యధిక మెజారిటీతో గెలిపించిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.వార్డు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పార్టీ నాయకులు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ..ఈ విజయం ప్రజల ఆశీస్సులు,కార్యకర్తల కృషికి ప్రతిఫలమని పేర్కొన్నారు.

## గ్లామర్ షోలో నిన్ను కొటేవారే లేరు 'మృణాల్'




2019లో వచ్చిన 'సూపర్ 30' సినిమాలో హృతిక్ రోషన్ సరసన నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. మృణాల్ ఠాగూర్.. తన టాలెంట్, అందం, అద్భుతమైన అభినయంతో సినీ ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు అందుకున్న నటి. టెలివిజన్ ద్వారా కెరీర్ ప్రారంభించిన ఆమె, హిందీ టీవీ సీరియల్స్‌లో మెరిసి, సినిమాల వైపు అడుగులేశారు. ఆమె నటనతో మెప్పించి, అతి తక్కువ కాలంలోనే బాలీవుడ్‌లో వరుస ఛాన్స్ లు అందుకుంది. 2019లో వచ్చిన 'సూపర్ 30' సినిమాలో హృతిక్ రోషన్ సరసన నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు ఇక బాలీవుడ్‌లో అనంతరం అమ్మడు పలు వెబ్ సీరీస్ లలో కూడా మంచి క్రేజ్ అందుకుంది. అనంతరం మెల్లగా టాలీవుడ్‌లోనూ అడుగు పెట్టారు. తెలుగులో ఆమె చేసిన తొలి చిత్రం 'సీతారామం' ఏ స్థాయిలో సక్సెస్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. హను రాఘవపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో దుల్కర్ సల్మాన్ సరసన ఆమె 'సీత' పాత్రలో అదరగొట్టారు. ఈ మూవీతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఇన్ని సినిమాలు చేయడమెలా? ఆ సినిమా తరువాత బాలీవుడ్‌లో కూడా ఆమెకు మంచి ఆఫర్లు వచ్చాయి. 'సీతారామం' తర్వాత మృణాల్ టాలీవుడ్‌లో వరుస సినిమాలతో బిజీగా మారింది. నాని హీరోగా నటించిన 'హాయ్ నాన్న' మూవీలో కూడా ఆమె ప్రధాన పాత్రలో కనిపించారు. ఈ మూవీ మరో హిట్ కావడంతో మృణాల్‌కు టాలీవుడ్‌లో మరింత క్రేజ్ పెరిగింది. ఆమె నటన, ఎమోషనల్ స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తాజాగా మృణాల్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలు షేర్ చేశారు. అందులో ఆమె తెల్లటి కలర్‌లో రంగుల డిజైన్ ఉన్న లాంగ్ గౌన్‌లో చాలా అందంగా మెరిసిపోతున్నారు. ఆమె సింపుల్ స్టైల్, క్యూట్ లుక్స్ అభిమానులను ఆకట్టుకున్నాయి. బ్యాక్‌లెస్ డ్రెస్‌లో ఆమె క్యూట్ అండ్ క్లాసీగా కనిపించారు. మేకప్ కూడా సింపుల్‌గా, నేచురల్ గ్లోతో ఉన్నది. ఫ్యాన్స్ ఈ స్టిల్స్‌పై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. ప్రస్తుతం మృణాల్ టాలీవుడ్ బాలీవుడ్‌లో పలు ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉన్నారు. సన్ ఆఫ్ సర్దార్ సినిమాతో పాటు మరో మూడు హిందీ సినిమాలు ఆమె చేతిలో ఉన్నాయి. ఇక అడివి శేష్ తో డెకయిట్ అనే సినిమా చేస్తోంది.

## కృతి శెట్టి వాలెంటైన్ వైబ్స్.. పొట్టి గౌనులో ఇలా.



. టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కృతి, తెలుగుతో పాటు తమిళ చిత్రాలపై కూడా దృష్టి పెట్టింది. క్యూట్ హీరోయిన్ కృతి శెట్టి, 'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్‌లో సాలిడ్ ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. తొలి సినిమాతోనే సెన్సేషన్ క్రియేట్ చేసిన కృతి తన లుక్స్‌తో యూత్‌లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ను సంపాదించుకుంది. ఆ తర్వాత బంగార్రాజు, శ్యామ్ సింగరాయ్, ది వారియర్ వంటి చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకుల మరింత దగ్గరైంది. టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కృతి, తెలుగుతో పాటు తమిళ చిత్రాలపై కూడా దృష్టి పెట్టింది. ఇన్ని సినిమాలు చేయుడమెలా? అయితే, వరుసగా వచ్చిన 'మాచర్ల నియోజకవర్గం, ది వారియర్, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, కస్టడీ వంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద అంతగా రాణించకపోవడం ఆమెకు కాస్త నిరాశని కలిగించింది. సక్సెస్ కోసం ఎదురు చూస్తున్న కృతి, ఇలాంటి స్లో ఫేజ్‌లో కూడా సోషల్ మీడియాలో తన స్టైలిష్ ఫోటోషూట్స్‌తో హవా చూపిస్తుంది. ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రెండింగ్‌లో నిలుస్తుంది. తాజాగా కృతి వాలెంటైన్స్ డే స్పెషల్‌గా వైట్ ఫ్లోరల్ గౌన్‌లో ఫోటోషూట్ చేసి ఇన్‌స్టాలో షేర్ చేసింది. ఈ స్టిల్స్‌లో ఆమె గ్లామర్ టచ్‌తో క్యూట్ లుక్స్ కనబరిచింది. పచ్చని పువ్వుల బొకే పట్టుకుని, స్వీట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ ఫోజులిచ్చింది. ముఖ్యంగా ఆమె చిరునవ్వు, సింపుల్ మెక్అప్ తో నేచురల్ లుక్‌లో కనిపించి ఫ్యాన్స్‌ను ఫిదా చేసింది. "వాలెంటైన్స్ డే లేదా గాలెంటైన్స్ డే మీరు ఏది సెలబ్రేట్ చేస్తున్నారు?" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్‌కి ఫ్యాన్స్ నుంచి రిప్లైలు వెల్లువలా వచ్చాయి. రాజకీయ నాయకుడిపై బ్రహ్మానందం కామెంట్స్! కృతి సినిమాల్లో ప్రస్తుతం కాస్త స్లోగానే ఉన్నా, సౌత్‌లో కొన్ని ప్రాజెక్ట్స్‌లో చర్చలు జరుగుతున్నాయి. తమిళంలో ఒక బిగ్ హీరోతో నటించే అవకాశం ఉందని టాక్. అలాగే టాలీవుడ్‌లో ఒక ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కోసం కూడా ఆమెను అనుకుంటున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కృతి, తన నెక్స్ట్ మూవీస్‌తో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఈ ఫోటోషూట్‌తో కృతి మరోసారి ఫ్యాషన్ స్టేట్‌మెంట్ ఇచ్చింది. మరీ ఈ అందంతో అమ్మడు ఎలాంటి అవకాశాలు అందుకుంటుందో చూడాలి

## పుష్పరాజ్ కుమార్తె స్టన్నింగ్ లుక్



పావని కరణం .. ఇటీవల ఎక్కువగా వినిపిస్తున్న పేరు. తెలుగు ఫిలింసర్కిల్స్ లోను ఈ తెలుగమ్మాయి ప్రతిభ గురించి చర్చ సాగుతోంది. పావని కరణం .. ఇటీవల ఎక్కువగా వినిపిస్తున్న పేరు. తెలుగు ఫిలింసర్కిల్స్ లోను ఈ తెలుగమ్మాయి ప్రతిభ గురించి చర్చ సాగుతోంది. పుష్ప 1, పుష్ప 2 చిత్రాల్లో నటించిన పావని కరణం ఎంపిక చేసిన పాత్రకు పూర్తి న్యాయం చేసింది. అసలు ఇంటి పేరుతో ఒక ఐడెంటిటీ లేని పుష్పరాజ్ కి అన్న కూతురు కావేరిగా పావని నటించింది. అంతేకాదు సొంత అన్నయ్య అజయ్.. పుష్పరాజ్ ని అవమానిస్తుంటే, చివరికి అతడిని అన్ని అవమానాల నుంచి బయటపడేసే కీలక పాత్రలో పావని కనిపించింది. పుష్ప 2 క్లైమాక్స్ ని అర్థవంతంగా ముగించేందుకు సుకుమార్ ఎంతో తెలివిగా అజయ్ కుమార్తె పాత్రను ఉపయోగించుకున్నారు. ఆ పాత్రలో అద్భుతంగా నటించింది పావని. ఇన్ని సినిమాలు చేయడమెలా? పల్లెటూరిలో ఇంటి పేరు లేకుండా ఉంలికున్న దానికొడుకు అంటే ఆ బాధ ఎలా ఉంటుందో పల్లెల్లో నివశించే పుష్పరాజ్ లాంటి వ్యక్తులకు తెలుస్తుంది. ఆ బాధను తెరపై పండించడంలో బన్ని వందశాతం మార్కులు కొట్టేసాడు. అలాగే కీలక సమయంలో అజయ్ కుమార్తె పై సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. అకస్మాత్తుగా కొందరు పోకిరి కుర్రాళ్లు పుష్పరాజ్ అన్న కూతురు కావేరి (పావని)ని కిడ్నాప్ చేసాక యాక్షన్ డ్రామా మరో లెవల్ కి చేరుకుంటుంది. చిన్నాన్న పుష్పరాజ్ పాత్రలో ఎమోషనల్ కంటెంట్ ని ఎలివేట్ చేసేందుకు పావని పాత్ర సహకరించింది. ఇక పావని పదహారణాల పల్లెటూరి తెలుగమ్మాయి ఎలా ఉంటుందో అలాగే తెరపై చీరల్లో మురిపించింది. క్లైమాక్స్ లో పావనిని అడ్డు పెట్టుకుని పుష్పరాజ్ పై ప్రతీకారం తీర్చుకోవాలనుకున్న రౌడీలకు జీవితంలో మర్చిపోలేని విధంగా ఏం జరిగిందన్నది తెరపైనే చూడాలి.




## గోల్డెన్ ఛాన్స్ అందుకున్న శర్వరి



నజీరుద్దీన్ షా, వేదంగ్ రైనా, దిల్జిత్ దోసాంజ్ ప్రధాన పాత్రల్లో ఓ సినిమా తెరకెక్కనున్న విషయం తెలిసిందే. నజీరుద్దీన్ షా, వేదంగ్ రైనా, దిల్జిత్ దోసాంజ్ ప్రధాన పాత్రల్లో ఓ సినిమా తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఈ సినిమాతో మరో మాస్టర్‌పీస్‌ను అందించాలని డైరెక్టర్ ఇంతియాజ్ అలీ ప్లాన్ చేస్తున్నాడు. సినిమాను ఈ వేసవిలో సెట్స్ పైకి తీసుకెళ్లి షూటింగ్ మొదలుపెట్టి నెక్ట్స్ ఇయర్ వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ చేయాలని చూస్తున్నారట ఇదిలా ఉంటే డైరెక్టర్ ఇంతియాజ్ అలీ ఇప్పుడు ఈ సినిమాలో హీరోయిన్ ను ఫిక్స్ చేసినట్టు తెలుస్తోంది. ఈ సినిమాలోని హీరోయిన్ పాత్రకు శర్వరి అయితే సరిగ్గా సెట్ అవుతుందని ఆమెను ఎంపిక చేశారట చిత్ర మేకర్స్. ఇంతియాజ్ రాసుకున్న పాత్రకు శర్వరి అయితేనే సరిగ్గా సరిపోతుందని అందరూ భావిస్తున్నారట. శర్వరి గురించి ఆడియన్స్ కు ప్రత్యేక పరిచయం చేయనక్కర్లేదు. శర్వరి గత కొన్నేళ్లుగా బాలీవుడ్ లో పలు సినిమాల్లో నటించింది. ఆమె నటించిన సినిమాల్లో వేదా, బంటీ ఔర్ బబ్లీ2 మరియు ముంజ్యా సినిమాలు బాగా గుర్తింపు తెచ్చుకున్నాయి. శర్వరి నటించిన అన్ని సినిమాల్లో ముంజ్యా సినిమా మాత్రమే బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ ను వసూలు చేయడంతో పాటూ విమర్శకుల ప్రశంసలను కూడా అందుకుంది. అయినప్పటికీ శర్వరి నుంచి ఇప్పటివరకు అద్భుతమైన నటన ఇప్పటివరకు ఏ సినిమాలోనూ చూడలేదు. అయితే ఇంతియాజ్ అలీ ఎప్పుడూ తన సినిమాల్లో హీరోయిన్ పాత్రలపైనే ఎక్కువ దృష్టి పెడతాడు. ఆయన గత సినిమాలు తమాషా, హైవే, జబ్ వి మెట్, లవ్ ఆజ్ కల్ లో హీరోయిన్ పాత్ర బాగా హైలైట్ అయిన విషయం తెలిసిందే. అలాంటి డైరెక్టర్ తో కలిసి పని చేయాల్సి రావడం నిజంగా శర్వరికి చాలా మంచి అవకాశం.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com